మూర్తిలో బైటికి రావలసిన భావాలు యింకా తయారుగా కాలేదు. అతను రేవతిని చూశాడు. గాలి స్తంభించినప్పటి చెట్టులా నిలబడిపోయింది. ఆమె కంటినుండి నీరు కారుతోంది.

క్రమంగా భానుమూర్తిలో భావసంచలనం చెలరేగింది. "నువ్వెందుకూ ఏడుస్తావు? ఆ ఏడుపు చూసి నాకిపుడు అన్నీ పోయాయి. చివరికి దొక్కటే మిగిలింది. దాన్నికూడా నువ్వు తీసేసుకుని నన్ను ఏమీ లేనివాణ్ణిగా చెయ్యకు," అన్నాడు.

కళ్లు తెరుచుకు పడుకున్న జానకి శవాన్ని చూసిన అతని మనస్సు, భార్యమీది జాలితో రెపరెపలాడుతోంది. ఒకప్పుడు అతనివైపు అమాయకంగా, తృప్తిగా చూసిన కళ్ళు, యిప్పుడు పాలరాతి నగిషీలు చూస్తూ దేనికోసమో వెదుకుతున్నట్టున్నాయి. వెంటనే అతనికి ఏడుపు వచ్చింది. భార్య శవంమీద పడి కొన్ని క్షణాలు హృదయవిదారకముగా ఏడిచాడు. కన్నీళ్ళన్నీ ఖర్చయిపోయి, బాధ వొక్కటే మిగిలేక, భార్య శవాన్ని చేతులమీది కెత్తుకుని మౌనంగా తాజ్ బయటికి నడిచి, వర్షంలోకి వచ్చాడు భానుమూర్తి. రేవతి అతన్ని అనుసరించింది.

వర్షం కుండపోతగా కురుస్తోంది—ప్రకృతి రోదిస్తున్నట్టు......చేతుల్లో శవంతో అతను తాజ్ [illegible]గా వదిలాడు. రేవతి కదలడం మరచిపోయి అక్కడే అలాగే [illegible]పోయి నిలబడింది.

నడుస్తున్న భానుమూర్తి ఆగాడు. ఒక్కసారి వెనక్కి తిరిగి తాజ్‌ని చూసేడు — మకిలిపట్టిన మనస్సులా వెలవెలబోతూ కనబడింది. అది యిప్పుడు కేవలం ప్రపంచానికి మాత్రమే తాజ్. తనకి కాదు. తను యిప్పుడు అలాంటి తాజ్ వొకటి నిర్మించుకోవాలి అనుకున్నాడు.

అనంతమంతా కరిగి మేఘాల వొడిలోకి వొలికిపోతున్నట్టు—వాన యింకా కురుస్తోంది.

గాలి హేలాతిశయంతో వీస్తోంది. రేవతి మనసులో [illegible] తగులబడుతున్నై. అనంతవర్షంలోనూ, ఆమె రొమ్ముల మధ్య భాగంలో నిరంతరంగా చెమట పట్టింది.

వొంటరితనం మిగిల్చిన శ్మశానం లాంటి భయంకరమైన వర్షంలో తాజ్‌ని తలెత్తి చూసింది రేవతి.

సంవత్సరాలూ, నెలలూ అనే ఈ పరుగులూ, నీటి బుగ్గల [illegible] మానవుని [illegible] పృథక్ [illegible]లాగా, శిథిలంగా, [illegible]గా, నిండుగా [illegible] తాజ్.